


# ఆమె...... గాజుకళ్ళు!

రచన : శ్రీ వి. కుటుంబరావు.

ఆమె గాజుకళ్ళు!...

నిరాశా!... నిస్పృహాలతో... ప్రతివాళ్ళనూ దేబిరిస్తూ! లేని ఆశను కూడగట్టుకుని చూస్తుంటాయి! రెండు కుండల్లోనిండిన నీళ్ళులా! పాపం! చూడవు వాళ్ళకళ్ళు!

కొందరు నీచులు!... ఏదో పారేసుకున్నట్లు నీచంగా! చూస్తారు! ఆమె వళ్ళు!... మరి కొందరు దానం జేస్తూ! అదోలా చూస్తారు వాళ్ళు! వాళ్ళకి కావాల్సింది ఏదో దాహం! పేదరికంలో!... లోతుగా! పాతుకపోయి! మరుగుపడిపోయిన!...ఆమె యవ్వన దేహం!

ఆమెను చూస్తుంటే!... ఏదో ఆకలి! ఈమెకూ అవుతూంది ఆకలి! కానీ అది వారికి తెలీని ఆకలి! ఇంకొందరు దానం జేస్తూ! చేస్తారు! ఏవో! ఏవేవో కనుసైగలు! భగవాన్! దానంచేయుటల్లో గూడ! ఏమిటి ఇన్ని తెగలు! వాళ్ళకిదేం తెగులు!

కానీ! ఆమె ఇవేం పట్టించుకోదు! ఆమెకి కావాల్సింది! మహిలో మసలే! మనిషైన ప్రతి వారికీ కావాల్సింది! ఆమె జానెడు పొట్టకోసం తినాల్సింది!

కానీ!...వాళ్ళ వేం పట్టించుకోరు! వాళ్ళకి కావాల్సింది అదే!... మగాడైన ప్రతివాడికీ! కావాల్సింది!... క్షణికామోద్రేకానందం!...

ఆమెకు కావాల్సింది దర్మం! ఆమె బిచ్చగత్తె! కాదు! పాపం! పిచ్చిది కూడా! లేకుంటే! ఎక్కడుందీ ధర్మం?

భరతమాత ధరించినా ధర్మ (వరం) చీరను! మన (వి) నాయకులు లాగి ముక్కలు! ముక్కలుగా! చించిచీట్లువేసి!...క్రాస్‌పై వ్రేలాడే! "క్రైస్ట్" అంగీలా!...పంచుకున్నారు! దాన్ని వాళ్ళ ఎడంచేతుల్లో దాచుంచుకున్నారు!...

ధర్మం ఏమీ లేదంటూ! మనకు ఒట్టి కుడి చేయి చూపిస్తున్నారు! భరతమాతను

నగ్నంగా! మరీ నడివీధిలో నిలబెట్టారు! అను కోడం తప్పా?...

కానీ! ..ఇవన్నీ ఆమెకనవుసరం! నక! నక! లాడే! కడుపుకి! కవళం ఆమెకిపుడవుసరం! ఈ ప్రపంచం ఎటుబోతే! తనకేం?...స్వాతంత్ర్యం వచ్చిందన్న సంబరం తనకెందుకు?

జండాలు పట్టుక ఊరేగిన్నాడు! ఆనాడు! ఆ స్వాతంత్ర్యం దినంనాడు! విందులు! వినోదాలు ఆరగించి! అరక్క... మంత్రులు!... వేదిక లెక్కి! వుూకదంపుడపున్యాసాల్!... దేశ ప్రగతిపై దంచేసిన్నాడు!

ఈమెకు పట్టెడన్నం!...దొరక్క! కడకు గంజినీళ్ళూ కరువై!...కళ్ళ నీళ్ళు చెరువై!... జీవితం బరువై! చేయునదింకే మియూ లేక! కళ్ళ నీళ్ళనే! ద్రావి!...కరువునే! కౌగలించుకొని! ఏకరువుగా! ఏడ్చి నామెను నాడెవరూ! ఆదుకోనకుంటే?...అటువంటి! స్వాతంత్ర్యం! వుంటేం? వూడితేం? తనకేం?...

యం. ఎల్. ఏ. మంత్రిపదవి గొంతెమ్మ కోర్కెల్లేవు! ఆమెకు! తనకుకావల్సింది!... ప్రభుత్వాన్నామె కోరేది? ప్రభువులను అడిగేది? ప్రజలను ఆమె అర్థించేది? ఆమె తడారిన గొంతులోకి!..., ఎండిన పెదాలను తడుపుకోడానికి! తన కాళీకడుపులోకి కాస్త గంజి నీళ్ళు!... పోస్తేచాలు వాళ్ళు!...

కాంగ్రెసు! కమ్యూనిజం! పాసిజం! లెనినిజం! ఈ ఇజాలతో ఆమెకేంపని లేదు! ఇది నిజం! పలుపార్టీలు! వివిధ మతాలు కాదు... తనకు కావల్సింది "మనుషులు" వాళ్ళలోని మంచి మనసులు! ఆమెకు కావల్సింది! వాళ్ళ

(5)

అందానికి, మన్నికకు
రోజా
Regd No 221631
బనియన్లనే వాడండి

కోటు, షర్టు, పాంటు జేబుల్లోంచి రోజుకో రూపాయి నోటుగూడా కాదు! ఆమెకు కావాల్సింది "కూడు! గుడ్డ!" అంతే! అంతే!

ఆమె ఈ దేశ సౌధానికి పునాది రాయి! ఆమె ఈ సంగీత నృత్యానికి తొలి తల్లిపేరు! ఆమె ఈ నౌకా విహారానికి దారము, మూలాధారము.

ఆమెకు నేనేమి ఇవ్వగలను? ఈ సచ్చుజాలీ! సానుభూతీ తప్ప! హు! ఇంకేమి ఇవ్వగలను? అటు-ఇటు-కదిపి-కుదిపి! తీయగా వెలికి వచ్చిన ఎందుకూ పనికిరానీ... రచన కరస్సిని తప్ప? "వ్వె!"...

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రము బాధ్యులు కాదు. —సంపాదకుడు.